ఆదివారం
ప్రజాశక్తి
ఏప్రిల్ 20, 2003

నో స్మోకింగ్ ప్లీజ్ !!

హ్యాపీ బర్త్‌డే

(20-4-2003 నుండి 26-4-2003 వరకు)

బి.శేఖర్
4॥సం,20. 4. 1999
మాధవి-మార్కండేయులు
సోడిదిక్కులు-కృష్ణ

వి. శివసత్యసాయి
1॥సం,20. 4. 2002
వరలక్ష్మి- సోమునాయుడు
పెదకూరాడ-విశాఖపట్నం

ఎన్.సంజు
5॥సం,21. 4. 1998
కాంచన-సోమయ్య
కవాడిగూడ-హైదరాబాద్

రావి హేమంత్
1॥సం, 21.4. 2002
మాధవీలత-శ్రీనివాసరావు

ఉప్పటూరి శ్రీతేజ
4॥సం, 23. 4. 1999
అన్నపూర్ణ- రాజశేఖర్
మంగళగిరి- గుంటూరు

రాజ
5॥సం, 21. 4. 1998
రాజుబాయి-చంద్రయ్య
అడ్డగుట్ట- సికింద్రాబాద్

కె.భావన
8॥సం, 21. 4. 1995
పద్మావతి- అంజయ్య
బోయిగూడాకారవాన్-హైదరాబాద్

కె.శ్రీలత
ఏప్రిల్, 27
జ్యోతి-మాదయ్య
కోదండపురం-నల్లగొండ

- దేహంలో ఆమ్ల-క్షార గుణాలు (యాసిడ్ బేస్ బ్యాలన్స్) నియంత్రణలో దోహదపడుతుంది.
- రక్తం సాంద్రత (విస్కోసిటి) నియంత్రణలో దోహదపడతాయి.
- శరీరంలోని వర్ణక పదార్థాలైన బిలిరుబిన్, బిలివర్డిన్‌లు ఎర్రరక్త కణాల విచ్ఛిత్తి ద్వారానే ఉత్పత్తి అవుతాయి.

రక్తంలో ఎర్రరక్త కణాలను లెక్కించడాన్నే ఆర్.బి.సి. కౌంట్ అంటారు. ఈ కౌంట్‌ని ఒక సాధారణ రక్త పరీక్షగా పేర్కొనవచ్చు.

ఎర్ర రక్త కణాలను లెక్కించే విధానం
(ఆర్.బి.సి. కౌంట్)

– ఎర్రరక్త కణాలను లెక్కించే పరీక్షకు మైక్రోస్కోప్, ఆర్.బి.సి. పిపెట్, న్యూబార్ చాంబర్, కవర్‌స్లిప్స్, ఆర్.బి.సి. డైల్యూటింగ్ ఫ్లూయిడ్ మొ॥నవి అవసరమవుతాయి.

పరీక్షా విధానంలో మొదట చేతివేలికి నీడిల్ ప్రిక్ యివ్వడం ద్వారా, రక్తాన్ని ఆర్.బి.సి. పిపెట్‌లో 0.5 మార్కు వరకు తీసుకుంటారు. దానికి వెంటనే అదే పిపెట్‌లో ఆర్.బి.సి. ఫ్లూయిడ్‌ను 101 మార్క్ వరకు నింపుతారు. రక్తం, ఫ్లూయిడ్‌ల మిశ్రమాన్ని బాగా కలిపి... ఆ మిశ్రమంలో ఒకటి రెండు చుక్కలను న్యూబార్ ఛాంబర్‌పై వేసి, మైక్రోస్కోపులో పరీక్షిస్తే ఎర్రరక్తకణాలు కనిపిస్తాయి. న్యూబార్ ఛాంబర్‌లో గల గదులలో కనబడుతున్న ఎర్రరక్తకణాలను లెక్కించడం ద్వారా ఒక క్యూబిక్ మి.లీ. రక్తంలో అవి ఎన్ని ఉన్నాయో నిర్ణయిస్తారు.

రక్తానికి ప్రత్యామ్నాయం

అత్యవసర పరిస్థితులలో రక్త అవసరం ఎంతో వుందిగాని, అవసరాలకి సరిపోయేంతగా రక్తదానాలు జరగటం లేదు. ఈ పరిస్థితులు రక్తానికి ప్రత్యామ్నాయ అన్వేషణకు నాంది పలికాయి. అతిశీతల స్థితిలో శస్త్ర చికిత్సలకు రక్తాన్ని ఉపయోగించే వైద్య శాస్త్రజ్ఞులు, రక్తానికి ప్రత్యామ్నాయాన్ని కనుగొనే యత్నం చేస్తున్నారు. సెప్టెంబర్ 11వ తేదీన తీవ్రవాదులు అమెరికాపై చేసిన మెరుపుదాడి తదుపరి ఇక్కడ గాయపడిన క్షతగాత్రులను రక్షించే ప్రయత్నంలో రక్తంయొక్క ఆవశ్యకత ఏర్పడింది. దీనికి స్పందించి రక్తదానాలు కూడా పెరిగాయి. కాని ఇవికూడా అవసరాన్ని తీర్చలేక పోయాయి. ప్రతి సంవత్సరం ఒక శాతం రక్తదానాలు తగ్గుతూ వస్తున్నాయి. దీనికి కారణం రక్తదాతలనుండి రక్తంతీసే సమయంలో వ్యాధి (రక్తనాణ్యతను పరీక్షించే) నిర్ధారణ పరీక్షలు. దీని ఫలితంగా రక్తదానంచేసే వారి శాతం తగ్గుముఖం పట్టింది. ఈ పరిణామాలు ఇతర మార్గాల ద్వారా రక్తం సంపాదించడానికి దోహదం చేశాయి.

కఠినమైన వ్యాధి నిర్ధారణ పరీక్షల మూలంగా తగ్గిన రక్తదాన శాతాన్ని భర్తీచేసేందుకు రక్తాన్ని ఎక్కువ కోల్పోకుండా, ఉండే శస్త్రచికిత్సావిధా నాలు, రోగినుండి రక్తంతీసి మరల అదే రోగికి శస్త్రచికిత్సా సమయంలో ఇవ్వడం, (Autologous transfusion) రక్తకణాలను పెంచే ఎరిత్రోపోయిటిన్ అనే హార్మోన్ ఇవ్వటం అనే ప్రక్రియలను కూడా అవలంబిస్తున్నారు. రక్తవృద్ధిని చేసే ప్లాస్మా ఎక్స్‌పాండర్స్ రక్తంలో కలపడం అనే ప్రక్రియ ద్వారా శస్త్రచికిత్సా సమయంలో జరిగే రక్తలేమిని తగ్గించే ప్రక్రియలు కూడా ఇప్పటికే అమల్లో వున్నాయి.

గుండె శస్త్ర చికిత్సలలో విజయవంతంగా రక్తానికి ప్రత్యామ్నాయంగా పరీక్షించబడిన "ఆక్సిజంట్" అనే ఆక్సిజన్ సరఫరాచేసే పదార్థాన్ని ఆల్లియన్స్ ఫార్మాస్యూటికల్ కార్పొరేషన్ ఉత్పత్తి చేసింది. ఆ కంపెనీ వారు దానిని మరొకసారి సాధారణ శస్త్ర చికిత్స చేయించుకొనే రోగులకు ప్రయోగించాల్సిన అవసరముందని తెలియజేశారు. బయోపూర్ కార్పొరేషన్ తయారుచేసిన మరొక ప్రోడక్ట్ హిమోపూర్. ఎద్దునుండి హిమోగ్లోబిన్ తీసుకోవడం ద్వారా తయారుచేసిన హిమోపూర్ రక్తానికంటే సురక్షితమైనదనీ, ప్రత్యామ్నాయంగా ఎలక్టివ్ సర్జరీ పేషెంట్లకు ఉపయోగించేందుకై FDA ఆమోదాన్ని పొందాల్సి వుందని బయోపూర్ కంపెనీ తెలిపింది. ◆

మందుల వాడకంలో అవగాహన అవసరం



50% పేషెంట్లు మాత్రమే ఇచ్చిన (ప్రిస్క్రిప్షన్) మోతాదులో మందులు వాడతారని అంచనా. దీనికి ముఖ్య కారణం వైద్యునికి పేషెంట్‌కు మధ్య సరైన అవగాహన లేకపోవడమే. మందులను సరియైన మోతాదులో ఉపయోగించుటకు కొన్ని సులువైన మార్గాలు వున్నాయి. హాస్పటల్ వదలి వెళ్ళేముందు మందులషాపులో (ఫార్మసిస్టు) ఇచ్చిన మందులు మీకు సంబంధించిన వైద్యునికిగాని, అక్కడ ఉన్న నర్సుకుగాని చూపించుకొని వెళ్ళడం, మందులపై ఉన్న కాలవ్యవధిని (ఎక్స్‌పైరీ డేట్) చూసుకోవడం మరువకూడదు. మందుల వలన ఎన్ని ఉపయోగాలున్నాయో వాటిలో సమస్యలు కూడా ఉన్నాయని గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ఉదా: – సైడ్ ఎఫెక్ట్స్, ఎలర్జీ సమస్యలు మొదలగునవి. ఏదైనా కొత్త మందును ఉపయోగించే ముందు ఆ మందును గురించి సమూల అవగాహన ఆమందు తీసుకొనే వారికి ఉండాలి. అసలు ఆ మందు పేరేమిటి, దాని ఉపయోగం ఏమిటి, ఎన్నిరోజులు తీసుకోవాలి. ఆహారం తీసుకొన్న తరువాత లేక ఆహారానికి ముందుగా తీసుకోవాలా? ఎంత కాలవ్యవధి అవసరం? సైడ్ ఎఫెక్ట్స్ ఏమన్నా వస్తాయా? మొదలగు వాటి గురించి కూడా అవగాహన కలిగి ఉండాలి.

మందుల వలన కలిగే దుష్పరిణామాలు (సైడ్ ఎఫెక్ట్స్) సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎంతో మెళకువగా వుండాలి. అవగాహనలేమి వలన చప్పరించవలసిన టాబ్లెట్లు మింగుట, మలద్వారం ద్వారా ఇవ్వవలసిన వాటికి నోటిద్వారా తీసుకోవటం వంటివి జరిగిన సందర్భాలు కూడా కలవు. కాబట్టి మందులు ఎలా వాడాలి? అనే విషయంలో కచ్చితమైన అవగాహన కలిగి వుండాలి. మీరు కొత్తగా మందులేమైనా వాడవలసి వచ్చినచో ఇప్పటివరకు మీరు వాడుతున్న మందులను మీరు తీసుకొనే ఆహారం మరియు మద్యపానం వంటి వాటితో ఏమైనా దుష్పరిణామాలు (సైడ్ ఎఫెక్ట్స్) వుంటాయా అన్న విషయంలో అడిగి తెలుసుకోవడం ఎంతో అవసరం. ఉదాహరణకు సాధారణంగా అమీబియాసిస్‌కు వాడే **Metronidozole** గ్రూప్ మందులు మద్యం సేవించేవారిలో దుష్పరిణామాలు కలిగిస్తాయి. అదేవిధంగా రక్తాన్ని పలుచప చేసేటటువంటి వార్ఫేరిన్ నొప్పులకు వాడే మందులు వాడేవారిలో, మద్యాన్ని సేవించే వారిలో దుష్పరిణామాలు కలుగచేస్తాయి. మందులవలన సరియైన ఉపయోగం పొందటానికి మీకు సంబంధించిన పూర్తి సమాచారం డాక్టర్‌కు తెలియజెయ్యడం ఎంతో అవసరం. ముఖ్యంగా గర్భవతులకు, పాలిచ్చే తల్లులకు, త్వరలో గర్భవతి అయ్యే అవకాశంగల వారికి మద్యం సేవించడం, పొగాకు ఉత్పత్తులు వాడేవారికి, ప్రస్తుతం వాడుతున్న మందులు అదేవిధంగా మీకు సంబంధించిన జబ్బులు ఉదా:– మధుమేహం, లివరు, మూత్రపిండాల వ్యాధులు, ఎలర్జీ వంటి వాటి గురించి డాక్టర్‌కు ముందుగా తెలియజెయ్యడం ఎంతో అవసరం.

మందుల చీటీపై (ప్రిస్క్రిప్షన్)పై మీరు వెచ్చించే కొద్దిపాటి సమయం మీ డబ్బుకు విలువను, మీ భద్రతను పెంచుతుంది.

✱ బింగి సత్యనారాయణ

మూఢనమ్మకం



లక్ష్మి టీవీలో కదులుతున్న బొమ్మలపై మనసు లగ్నం చేసి, ఇహ లోకాన్ని భౌతికంగా మరచి తీక్షణంగా చూస్తోంది. సీరియస్‌గా చూస్తున్న సీరియల్‌కు బ్రేక్ నిస్తున్నట్టుగా కరెంట్ పోయింది. "ఛ... ఛ.. వెధవ కరెంట్ మంచి సీన్ వస్తున్నప్పుడే పోవాలా!".. అని లోలోన విసుక్కుని టీవీ స్విచ్ ఆఫ్ చేసి మత్తుగా ఆవలించింది. పోయిన కరెంట్ వస్తుందేమోనని బెడ్‌లైట్ వంక ఆశతో చూడసాగింది. పదినిముషాలైనా రాలేదు. ఏదో పోగొట్టుకున్న బాధ లక్ష్మి ముఖంలో తాండవిస్తోంది. సిటీకి దూరంగా ఉన్న తన కాలనీలో కొత్తగా కేబుల్ కనెక్షన్ రావడంతో, భర్తతో పోరి కనెక్షన్ తీసుకుంది. అందులోని తెలుగు ఛానెల్స్ డైలీసీరియల్స్ 'నీవు చూడక మేముండలేము' అని ప్రేమహస్తం లక్ష్మికి అందిస్తే, తను అలాగేనని ఒట్టేసి 'నిను చూడకనేనుండలేను' అని ఏ సీరియల్ మిస్ కాకుండా చూస్తోంది. భర్త ఆఫీస్‌కు, పిల్లలు స్కూలుకెళ్లడంతో, ఇంట్లో ఒంటరిగా ఉండే తన టీవీ ఫ్రెండ్ వంక దీనంగా చూసి, ఇక ఇప్పట్లో కరంటు రాదని నిర్ధారించుకొని నిరాశగా సోఫాలోంచి లేచింది. వీధిలోంచి మంద్రంగా వినవస్తున్న పాటను, చెవులు రిక్కరించుకుని వింటూ గుమ్మం వైపు నడిచింది. చేతిలోని ఢమరుకాన్ని లయబద్ధంగా ఆడిస్తూ, ఓ బుడబుక్కల వాడు లక్ష్మి ఇంటిగేటు ముందు వచ్చి నిల్చున్నాడు. అతడ్ని చూడగానే చిన్నప్పటి తన ఊరు, అప్పటి బాల్యపు రోజులు గుర్తుకొచ్చాయి. అతడు లక్ష్మి వైపు చూస్తూ, 'అమ్మా నీ ముఖంలో లక్ష్మి కళ ఉట్టి పడుతుందే తల్లీ! అయినా ఏం లాభం! నిన్ను ఎవరూ అర్థం చేసుకోరే తల్లి. నీది వెన్న మనసు. ఎవరికైనా కష్టమొచ్చి నీకొచ్చి చెప్పుకున్నారంటే, వెంటనే తోచిన సహాయం చేస్తవే తల్లీ! అయినా అందరూ నిన్ను చిన్న చూపు చూస్తరే తల్లీ! చివరికి నీ పెనిమిటి కూడా. నువ్వన్నా, నీ మాటన్నా, నీవాళ్లన్నా చీపురుపుల్లతో సమానమంటడే తల్లీ!... అంటూ తనదైన బాణీలో బుడబుక్కల వాడు ఆపకుండా చెప్పుకుంటూ పోతున్నాడు. నిలబడి శ్రద్ధగా వింటున్న లక్ష్మి, బుడబుక్కల వాని మాటలకు ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది ఆలోచనల్లో పడింది. మా ఇంట్లో జరిగేది ఈయనకెలా తెలుసు. ఇంట్లో ఉండి చూసినంత కరెక్ట్‌గా చెబుతున్నాడు. చిన్నప్పుడు అమ్మ, అమ్మమ్మ తన ముందు అనుకున్న మాటలు గుర్తుకొచ్చాయి. బుడబుక్కల వాళ్ళు జరిగింది. జరగబోయేది కళ్ళకు కట్టినట్లు పొల్లు పోకుండా చెబుతారని, ఆలోచల నుండి తేరుకుని గుమ్మం దాటి గేటు వద్దకి వచ్చి నిలబడింది. ఇందాక చెప్పిన మాటల రికార్డ్‌ని రిపీట్ చేశాడు. ఎదురుగా ఉన్న లక్ష్మి వైపు చూస్తూ. 'అమ్మా! మీ ఇంట్లో కొన్ని దుష్టశక్తులు స్థావరం ఏర్పర్చుకున్నాయి. నా కళ్ళకు స్పష్టంగా కనబడుతున్నాయి" అన్నాడు ఇంటి వైపు సుర్మపెట్టిన కళ్ళతో వ్రాలుగా చూస్తూ, లక్ష్మి ఒక్కసారిగా హడలిపోయింది. మళ్ళీ అతనే "వాటికి తగిన శాస్తి చేసి పారద్రోలాలి తల్లీ! లేకుంటే కొన్ని రోజుల్లోనే మీ ఇంట్లో పెద్ద గండం రాబోతుంది. అది... అది..." అర్థోక్తిగా ఆపేశాడు. "చెప్పండి! చెప్పండి ఏం పర్లే. ఎవరికి పెద్ద గండం రాబోతుంది" అంది ఆందోళనగా. "అది... మీ ఇంటి పెద్ద మనిషికే సుమా! అంటే నీ పెనిమిటి కన్న మాట!" అన్నాడు తలని కాస్త ముందుకు వంచి మెల్లిగా. లక్ష్మి నెత్తిమీద పిడుగు పడ్డట్టయ్యింది.

"ఏం చేయాలి స్వామి! మీరే చెప్పండి" అంది అయోమయంగా.

"ఇంటికి యంత్రం కట్టాలి. నీ పెనిమిటికి తాయెత్తు కట్టాలి. అలా చేస్తే గండాలు కాని, దుష్ట శక్తులుకాని మీ ఇంటి దరిచేరవు. కాసంత దానికి, కూసంతదానికి మీ ఇంట్లో జరిగే జగడాలు కూడా సద్దుమణుగుతాయి" అన్నాడు మూసుకున్న కళ్ళను మెల్లిగా తెరుస్తూ.

"మీరు కడతారా స్వామీ! మా ఇంటికి పట్టిన పీడలన్నీ వదిలిస్తారా స్వామి!" అంది లక్ష్మి అమాయకంగా.

తప్పకుండాతల్లీ! ఈ రోజు నీ అదృష్టం కొద్దీ నా కంట పడ్డాను. నేను యంత్రం కట్టానంటే దుష్ట శక్తులు పరిగెత్తి పోవాలా! గుండాలకు గుండెలదిరి పోవాలా! ఏ శక్తులూ మీ ఇంటి వైపు కన్నెత్తి కూడా చూడవే తల్లీ" అన్నాడు.

"లోపలికి రండిస్వామీ!" అంటూ గేటు తీసి ఇంట్లోకి సాదరంగా ఆహ్వానించింది. లోనికెళ్ళి సోఫాలో ఠీవిగా కూర్చుని చుట్టూరా కలయజూశాడు.

'అమ్మా! చేటలో రెండు శేర్ల సన్న బియ్యం, రెండు వందల రూపాయలు తీసుకుని రా! అన్నాడు వినమ్రంగా. లక్ష్మి అవి తీసుకురావటానికి కిచెన్‌లోకివెళ్లింది. బుడబుక్కల వాడు పక్కన పెట్టుకున్న జోలె సంచిలోని కంజీరను తీసి ఓ మారు దరువు వేసి చూసుకున్నాడు. చేటలో బియ్యంతో వచ్చిన లక్ష్మిని ముందు కూర్చోమని చెయ్యితో చూపించి కళ్ళు మూసుకున్నాడు. కూర్చున్న లక్ష్మి భక్తి పూర్వకంగా రెండు చేతులు జోడించి అతడు చెప్పేది వినేందుకు ఉద్యుక్తురాలైంది. చేతిలో ఉన్న కంజీరను లయబద్ధంగా వాయిస్తూ పాడసాగేడు. హు... నీ మొగుడు నువ్వు ఉప్పు నిప్పు

ఇరుగు పొరుగు ఊరికే పట్టేరు కొప్పు.
నీ పెనిమిటికి నువ్వంటే చీపురుపుల్ల
నీ వాళ్లంటే భగ్గున మండే అగ్గిపుల్ల.
నీ మాటంటే కలలో వినడం కల్ల.
హు... వంటిమీది నగలు అక్కడ పెట్టు
లేకుంటే మంత్రం పారదు ఒట్టు.
ఇదిగోనమ్మా తాయత్తు పట్టు
నీ పెనిమిటి నడుముకు కట్టు
ఇందా పట్టు విభూతి బొట్టు
రాశానమ్మా యంత్రం పట్టు
నడిచే గుమ్మంపైన పెట్టు
ఇక నీ ఇంట గ్రహాల ఆటకట్టు.
నాకు దక్షిణ రెండొందలు చేటలో పెట్టు
సన్న బియ్యం ఈసంచిలో పొయ్యి
మనసార తలచి దేవుడికి దండం పెట్టు.....

అతడు చెప్పిన వన్నీ లక్ష్మి తు.చ. తప్పక చేసింది. మెల్లిగా కళ్ళు తెరిచిన బుడబుక్కల వాడు పక్కనున్న సంచిలోంచి ఒకటి తీసి, "అమ్మా! ఈ సాంబ్రాణి వెలిగించి, ఇంటిలోని గదులన్నింట్లో దీని ధూపం వెయ్యి!" అని చేతికందించాడు. లక్ష్మి అతడిచ్చింది తీసుకొని వంటింట్లో కెళ్ళి ఓ పళ్లెంలో వెలిగించి తీసుకువస్తుండగానే ఆ వాసనకు లక్ష్మికి మైకం కమ్ముకు వచ్చి స్పృహ తప్పి పడిపోయింది. రెండు గంటల తరువాత మగతతో బరువుగా కళ్ళు తెరచి చూసింది. బరువెక్కిన తలతో గోడలను ఆధారంగా చూసుకుని లేచి సోఫా వైపు చూసింది. అక్కడ బుడబుక్కల వాడు లేదు. మగతగా ఉన్న తను భారంగా అడుగులేస్తూ సోఫా సెట్ వైపు నడిచింది. అక్కడ తను వంటి మీద నుండి వలచి పెట్టిన నగలు లేకపోయే సరికి ఒక్కసారిగా గుండె గుభేల్ మంది. తన కళ్ళకు కమ్మిన మత్తు ఒక్కసారిగా ఎగిరిపోయింది. బెడ్‌రూమ్ వైపు చూసింది. మూసిన డోరు తెరచి ఉంది. గబగబ ఆ రూంలోకి అడుగులేసింది. మూసి ఉంచిన బీరువా తెరచి ఉంది. అందులోని బట్టలన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. ఆదుర్దాగా లాకర్ తీసి చూసింది. తన భర్త గతం రోజు చిట్‌ఫండ్ నుండి తెచ్చిన తమ చిట్ తాలూకు డబ్బు కనబడకపోయే సరికి లబోదిబో మని మొత్తుకోవడం లక్ష్మి వంతయ్యింది. ◆

...రంగులు అద్దండి



డబ్బు-న్యాయం



ఒక సారి పాదుషాగారు, నసీరుద్దీన్ కూర్చొని లోకాభిరామాయణం చెప్పకుంటున్నారు. వీరి సంభాషణలో అనేక విషయాలు వచ్చాయి. గబాలున మాట్లాడే విషయంతో సంబంధం లేకుండా పాదుషాగారు ఒక ప్రశ్న వేశారు. 'ఇదిగో నసీరుద్దీన్ మీరు నా ప్రశ్నకు సరిగ్గా కచ్చితమైన సమాధానం ఇవ్వాలి. ఊ . . . ఆ . . . అంటానసగకూడదుసుమా. న్యాయం, డబ్బు. విన్నారుగా. న్యాయం, డబ్బులలో ఏదో ఒకదాన్ని కోరుకోవాల్సి వచ్చినప్పడు మీరు దేన్ని ఎంచుకుంటారు'. ఈ ప్రశ్నకు నసీరుద్దీన్ ఒక్క క్షణంకూడా ఆలోచించకుండా 'ప్రభూ... నేనైతే డబ్బునే కోరుకుంటాను' అన్నాడు స్థిరంగా. పాదుషా ఆశ్చర్యపోయి. .. 'నేనైతే న్యాయాన్నే కోరుకుంటా. ఎందుకంటే డబ్బుని ఎప్పడైనా సంపాదించుకోవచ్చు. కాని ఈ మాయదారి లోకంలో న్యాయం దొరకడం కష్టం' అన్నాడు నసీరుద్దీన్‌ను చులకనగా చూస్తూ. పాదుషాగారు అలా చూసేసరికి వళ్లుమండి 'అవును పాదుషాగారూ! ఎవరి దగ్గర లేనిది వాళ్లు కోరుకుంటారు. ఇది మానవ సహజ లక్షణంసుమా' అన్నాడు మెరిసే కళ్లతో. పాదుషా దగ్గర న్యాయం లేదన్న విషయాన్ని నసీరుద్దీన్ అలా ఎత్తి చూపాడన్నమాట.

...ప్పచేసే ఉపకారం

ఉప్పలేని కూర తిన్నారా ఎప్పడైనా! ఆ... తింటే
...మనకు ఎంత అవసరమో. ఉప్ప మనకు రకరకాలుగా
...ంది. ఉప్ప చేసే ఉపకారం గురించి ఒక ప్రయోగం
...గా మనకు కావలసిన వస్తువులేంటంటే... ఉప్ప, నీళ్లు
...రం, కోడిగుడ్డు గుల్ల, స్టవ్, ముఖమల్‌గుడ్డ. వీటన్నిటినీ



... ఉప్ప వేయండి.
...కరిగి మిగిలినది
... పోతుంది. ఈ
...ల్ గుడ్డ, దారం
... నాననివ్వాలి. ఆ
...బయటకు తీసి
... ఈ దారాన్ని, ముఖమల్
...ప్పనీటిలో నానబెట్టి పిండి
...ధంగా ఏడెనిమిది సార్లు
...మల్ గుడ్డ నాలుగు కొనలకు దారం కట్టి దానిని
...యాలి. మరలా దీన్ని ఉప్ప నీటిలో ముంచి ఆరవేయాలి.
...డిగుడ్డు గుల్లను పెట్టి ఊయలకు మంట అంటించాలి.
...మల్ గుడ్డ దారాలు మండి బూడిదగా మారతాయి.
...మాత్రం కిందికి పడకుండా అదేవిధంగా ఊయలలో
... కోడిగుడ్డు గుల్లను ఇలా బూడిద కింద పడకుండా
... గుడ్డలో వున్న ఉప్ప. ఇదే ఉప్పచేసే ఉపకారం.

మేజిక్! మేజిక్!

కలం స్నేహం

పేరు: ఆర్.శ్వేత,
వయసు : 8 సం॥
చదువు :2వ తరగతి
హాబీలు :కథల పుస్తకాలు చదవడం, పాటలు పాడడం, టీవీ చూడడం.
పూర్తి చిరునామా : ఆర్.శ్వేత,
డాటరాఫ్ ఆర్.ఎల్.రాజశేఖర్,
ఇంటినెంబరు: 12-7-134/3,
న్యూమెట్టుగూడ, సికింద్రాబాద్.

పేరు: పెదప్రోలు బాలాజీ (తేజ)
వయసు :16 సం॥
చదువు :10వ తరగతి
హాబీలు: పుస్తక పఠనం, బొమ్మలు వేయడం.
పూర్తి చిరునామా :పెదప్రోలు
బాలాజీ, సన్నాఫ్ పి.కామేశ్వరరావు,
3-2-117, వి.డి.పురం,
ఆర్ఆర్‌నగర్, విజయవాడ.

పదాల పదనిసలు

?	ట్టి
	చ్చి
	ల్లి
	క్క
	న్న
	డి

ఒక్క అక్షరం కలపండి

గతవారం జవాబులు

జ	నము
	గము
	లము
	పము
	లజ
	గతి

ఏ సామ్రాజ్యమైనా అంతంకాక తప్పదు

✻ అంపశయ్య నవీన్



"అయిపోయింది. అంతా అయిపోయింది" అంటూ వచ్చాడు మిత్రుడు విక్రమ్ కుమార్.

"ఏమయింది?" అన్నాన్నేను.

"అమెరికా సేనలు బాగ్దాద్ నగరంలో ప్రవేశించాయి. పాతికేళ్ళ సద్దాం హుస్సేన్ సామ్రాజ్యం అంతమైపోయింది" అన్నాడు విక్రమ్.

''పాత వార్తే కదా. ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఖాతరు చెయ్యకుండా, ఐక్యరాజ్యసమితిని తుంగలో తొక్కి అమెరికా, బ్రిటన్లు ఇరాక్ మీద దాడి చేసినప్పుడే సద్దాం హుస్సేన్ సామ్రాజ్యానికి రోజులు దగ్గరపడ్డాయనుకున్నాం కదా..."

''జరిగిందేమిటంటే: ఇప్పుడు ప్రపంచమంతా అమెరికా సామ్రాజ్యంగా మారిపోయింది. ఇవ్వాళ్ళ అమెరికా ఏ సమర్ధనీయమైన కారణం లేకుండానే ఇరాక్‌మీద దాడి చేసి ఆ దేశాన్ని నాశనం చేసి పారేసింది. రేపు మరో దేశం మీద ఇలాగే దండెత్తుతుంది. త్వరలోనే అమెరికా తన పాశవికబలంతో ప్రపంచాన్నంతా తన గుప్పిట్లో పెట్టుకుంటుంది. ప్రపంచ దేశాలన్నీ అమెరికా వాడి సామ్రాజ్యంలో చేరిపోతాయి. పూర్వం అమెరికావాడు కమ్యూనిజమనే బూచిని చూపించి మిమ్మల్ని కమ్యూనిజం నుండి రక్షించడానికే మీ దేశం మీద దాడి చేస్తున్నానని చెబుతుండేవాడు. కానీ ఇప్పుడు కమ్యూనిజాన్ని ఆపడానికి మేం దాడి చేస్తున్నామని చెప్పడానికి వీల్లేదు. అందుకని మరో బూచిని తయారు చేశాడు..."

"ఏమిటది?"

"టెర్రరిజమ్ అట! పోయిన సెప్టెంబర్ 11వతేదీనాడు న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ టవర్స్ మీద నిజంగా ఎవరు దాడి చేశారో తెలీదుగానీ అప్పట్నించి అమెరికా ప్రపంచ దేశాలన్నిటిమీదా... ముఖ్యంగా ఇస్లామిక్ దేశాల మీద రంకెలు వేస్తోంది. టెర్రిరిజాన్ని ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా రూపు మాపేస్తామని ప్రగల్భాలు పలుకుతోంది.... ఈ కారణం చూపించి ఇవాళ అమెరికా ఏ దేశం మీదనన్నా దాడి చెయ్యొచ్చు.. తన పశుబలంతో ఆయా దేశాల్లో సుస్థిరంగా స్థాపించబడిన ప్రభుత్వాల్నీ, ప్రభుత్వాధినేతల్ని కూలదోయవచ్చు... ఇప్పట్లో అమెరికాను ఆపగలిగిన శక్తి ఏ దేశానికీ లేదనిపిస్తున్నది.. ఇరాక్ మీద దాడి జరుగుతోంటే ఇతర దేశాలన్నీ మామీదనైతే దాడి జరగడం లేదు కదా... ఇరాక్ నాశనమైతే నాశనమైపోనీ.. ఇరాక్‌కు మద్దతుగా మనమెందుకు వెళ్లడం? కొరివి లాంటి అమెరికాతో తలగోక్కోవడమెందుకు అనుకున్నాయి. ఇలా ప్రతిదేశం మామీద నైతే కాదు కదా! అనుకొని మెదలకుండా ఊరుకున్నంత కాలం అమెరికా ఒక దేశం తర్వాత మరొక దేశాన్ని తన పాదాక్రాంతం చేసుకుంటూనే ఉంటుంది. తన దాకా వచ్చేంత వరకు ప్రతిదేశం నాకెందుకులే అనుకుంటుంది. తీరా తన దాకా వచ్చినప్పుడు తను ఇదివరకు ఎవర్నీ ఆదుకోలేదు కాబట్టి తనను ఆదుకునే వాళ్ళు ఎవరూ ఉండరని అర్ధమవుతుంది. ఇలా అమెరికా జైత్రయాత్ర అప్రతిహతంగా సాగుతూనే ఉంటుంది. అమెరికా సామ్రాజ్యం అనంతంగా కొనసాగుతుంది. ప్రపంచంలో అమెరికా సామ్రాజ్యాన్ని అంతం చేసే మరో సామ్రాజ్యం పుడుతుందని నేననుకోను. చరిత్రలో ఏ సామ్రాజ్యం కూడా అమెరికా సామ్రాజ్యం కొనసాగినంత కాలం కొనసాగలేదనుకుంటాను. మనమంతా అమెరికా సామ్రాజ్యంలో పావులమై పోతాం – బానిసలమైపోతాం... జీవచ్ఛవాలమైపోతాం.. మనకు విముక్తి లేదు..." చాలా ఆవేశంతో అన్నాడు విక్రమ్..

"నువ్వు చెప్పిందాంట్లో కొంత నిజం లేకపోలేదు కానీ నువ్వు సమస్యను మరీ ఎక్కువ చేసి – ఎగ్జాజిగిరేట్ చేసి చెబుతున్నావేమోననిపిస్తున్నది.. చరిత్రలో ఎన్నో మహాసామ్రాజ్యాలు స్థాపించబడ్డాయి.. ఆ మహామహా సామ్రాజ్యాలన్నీ ఏదో ఒక సమయంలో పతనమైపోయాయి. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యం అన్నారు. ఆ సామ్రాజ్యం ఇప్పుడేమైపోయింది? ఇంకా వెనక్కివెళ్తే ఒకప్పటి రోమన్ సామ్రాజ్యమేమైపోయింది. అలాగే ఒకప్పటి గ్రీకు, బెంజాన్‌టైన్, ఒట్టోమన్, రష్యన్, మంగోల్, మొఘల్ మొదలైన సామ్రాజ్యాలన్నీ ఏమైపోయాయి. మాకు ఎదురులేదని విర్రవీగిన నెపోలియన్ లాంటి చక్రవర్తులు, హిట్లర్ లాంటి నియంతలూ ఏమైపోయారు? ప్రతీ సామ్రాజ్యం పతనమవుతుంది. ఒక సామ్రాజ్యం పుట్టినప్పుడే దాని పతనం కూడా నిర్ణయమై ఉంటుంది. పుట్టిన మనిషి చనిపోవడం ఎంత ఖాయమో స్థాపించబడిన సామ్రాజ్యం ఎప్పుడో అప్పుడు పతనం కావడం కూడా అంతే ఖాయం. మీ మార్క్సిజమ్ ఏం చెబుతుంది. థీసిస్‌కు అంటే థీసిస్ ఎప్పుడూ ఉంటుంది. ఒక సామ్రాజ్యంలోనే దాన్ని పతనం చేసే శక్తులు కూడా ఉత్పన్నమవుతాయి. ప్రస్తుతమైతే అమెరికాకు ఎదురు లేదనే అనిపిస్తున్నది. కానీ సమీప భవిష్యత్తులోనే అమెరికాను ఎదిరించే శక్తులు ఉత్పన్నమవుతాయి. అప్పటిదాకా మనం ఈ అమెరికా సామ్రాజ్యంలో ఉండక తప్పదు."

"ఎంత అన్యాయం సార్! అమెరికాకు ఎదురు నిలుస్తుందనుకున్న సోవియెట్ యూనియన్ ఇవ్వాళ్ళ లేకుండా పోవడం ఎంత ఘోరం!.... ఈ అమెరికా పశుబలం ఇంకెన్ని దేశాల్ని బలిగొంటుందో... టెర్రరిజాన్ని అణచేస్తున్నామనే సాకుతో ఎన్ని లక్షల మంది ప్రాణాల్ని హరించివేస్తుందో ఊహించుకుంటేనే భయమేస్తున్నది.." అన్నాడు విక్రమ్.

''బాధాకరమైన విషయమేమిటంటే అమెరికాను ఇంత ద్వేషిస్తున్నా మనం కూడా మన పిల్లల్ని అమెరికాకే పంపిస్తాం. అమెరికా వాడి డాలర్‌నే పూజిస్తాం" అన్నాన్నేను. ◆

లాటరీలో లక్ష రూపాయలు తగిలినప్పుడు - కలా నిజమా అనుకుంటాం! కట్నం లేకుండా ఇంజనీరు కుర్రాడు మన అమ్మాయిని చేసుకునేందుకు సిద్ధపడినప్పుడు కూడా - కలా నిజమా అనే అనుకుంటాం. అంటే ఏమిటి ? మనకేదైనా మహత్తరమైన మంచి జరిగితే - అది కలకింద జమకడతామేగాని - నిజంగా జరిగిందంటే నమ్మలేం! నిజంగా మనకి అద్భుతమైన మంచి జరగదు గాక జరగదనే నమ్మకంతో బతుకుతున్న మనుషులం కదా! అంచేత మంచి జరిగినప్పుడల్లా డైలమాలో పడిపోతాం. క్షణం పాటు కల అనిపిస్తుంది! మరుక్షణం కాదేమో అనిపిస్తుంది. ఈ అవునుకావేల మధ్య నలిగిపోతాం. చెవినో చిటికిన వేలినో గిచ్చుకుంటాం. నొప్పి పుడితే నిజమేనని ఆనందిస్తాం! నొప్పి పుట్టకపోతే దిక్కుమాలిన కల అని విసుక్కుంటాం!

కలవరింతలు...

*** లక్ష్మి**



అసలు కలలెందుకు వస్తాయని పక్కింటావిడ్ని అడిగితే - తిన్నది అరక్క అని గీరగా సమాధానం చెప్పింది! ఆ మాటకి నాకు కోపం వచ్చింది. తెలిస్తే తెలిసింది చెప్పాలి! తెలీకపోతే తెలిసిన వాళ్ళని అడగమని సలహా ఇవ్వాలి! అంతేగాని హీటెక్కి పోయి మాటాడటం మంచిది కాదని హెచ్చరించేను! ఏవనుకున్నదో ఏమో - నాకస్సలు కలలే రావని తగ్గు స్వరంతో అన్నది. ఆవిడికి కలలెందుకు రావని మా ఎదురింటావిడ్ని అడుగుదామనుకున్నాను. ఆవిడేం చురక తగిలిస్తుందోనన్న బెంగతో ఆ కోరికను కట్ చేసుకున్నాను!

ఏతావాతా - కలలు అందరికీ వస్తాయని అందరికీ తెలుసు! ఇందులో ఆడామగా తేడాలుండవు. ఎందుకొస్తాయని అడిగితే ఏం చెబ్తాం ? వస్తాయంతే! కలల్లో కూడా వెరైటీలున్నాయి! కొన్ని కలలు పులకింతలకు అంకితమైతే మరికొన్ని ఏడిపిస్తాయి! కలల్లో ఏడ్చి జీవితంలో నవ్వితేనే సుఖంగా వుంటుంది! అదికల గనక - ఆ కలలో ఎంతకీడు జరిగినా ఫర్లేదనుకుంటాం. ఆ ఏడుపులన్నీ ఉత్తుత్తి ఏడుపులే కదా అని సరిపెట్టుకుంటాం! కలల్లో కింగులాగా బతుకుతూ - జీవితంలో పలు కష్టాలు పడుతున్నప్పుడు మాత్రం తట్టుకోలేకపోతాం! కష్టాల్లో మునిగిన మనిషికి కింగుకలలు రానేకూడదు! ఆ కలల్ని నెమరేసుకున్నప్పుడల్లా - అది నిజమైతే ఎంత బావుండిపోనూ అని ఆరాటపడతాడు. నిత్య కష్టాలతో పాటు ఈ ఆరాటం కూడా తగులుకుని అతని బతుకుని దుర్భరం చేస్తుంది!

మనం కష్టాల్తో నలిగిపోతున్నప్పుడు - అదంతా కలగా భావించి సుఖపడమని పెద్దలు చెబుతుంటారు. ఆ మాటకొస్తే జీవితమే ఒక పెద్ద కలగా ఎంచుకుని బతకమని కూడా చెబుతుంటారు. మీరు నన్ను దగా చేస్తే దాన్ని ఒక కలగా భావించే ఆర్ట్ నాలో వున్నప్పుడు - నేను దగా అయినందుకు ఏ మాత్రం చింతించను! ఆఫ్టరాల్ కలగా కొట్టి పారేస్తాను! ఈ తమాషా ఫీటు తెలిసిన వాళ్లు బహు తక్కువ మంది ఉంటారు. వాళ్ళెక్కడుంటారో మాత్రం తెలీదు ! ఏ కల ఎట్లా అఘోరించినా - అది కలకంటున్న ఆసామికి మాత్రమే పరిమితమై ఉంటుంది! కల అనే సినీమాకి - కలకనే మనిషి ఒక్కడే ప్రేక్షకుడు. వదిలేయండి!

కొందరు కలల తాకిడికి తట్టుకోలేక కేకలు పెడతారు. ఈ కేకలు కలవరింతలుగా పిలువబడతాయి! సినీమాలో హీరోగారు విలన్ని ఉతుకుతున్నప్పుడు హాలంతా కేరింతల్తో నిండిపోతుంది! అదే విధంగా కలవరించడం అలవాటున్న మనిషి - కలలో కనిపించే దృశ్యాలకు అనువుగా స్పందించి - ఆహా ఓజీ హో అనో, అయ్యో అమ్మో అనో కలవరిస్తుంటాడు! ఎందుకు ఆహా అంటున్నాడో, ఏ పాయింటుకి అయ్యో అంటున్నాడో - కలకనే మనిషికి తప్ప కలవరింతలు వినే మనిషికి తెలిచ్చావదు! కలలూ కలవరింతల గురించి కొంచెమైనా చెప్పగలిగినందుకు సంతోషిస్తున్నాను! ఇప్పుడు అసలు పాయింటుకొచ్చేస్తాను!

సుబ్బారావు కావచ్చు మరో వెంకట్రావు కావచ్చు. వీర మొనగాడుగా బిరుదు మెళ్ళో వేసుకు తిరగొచ్చు. ఆ బిరుదుతో ఇంటిల్లిపాదినీ బెదిరించవచ్చు. ఇంటో ఈ విధంగా రెచ్చిపోతున్న మనిషి వీధిలో కూడా అదే బ్రాండని అనుకోడానికి వీల్లేదు! బార్బరు షాపులో తల పని చేయించుకుని ఛార్జీ ఎంత అని అడుగుతాడు. షాపు మనిషి ఒక రేటు చెబుతాడు. మా వీధిలో అంత తీసుకోరని ఇతగాడంటాడు. మా షాపులో అంతే తీసుకుంటామని అతగాడంటాడు. గట్టిగా ఒకటిచ్చుకోవాలన్నంత కోపం ఇతగాడికి వస్తుంది. అసంకల్పిత ప్రతీకార చర్య రూపంలో వెంటనే చెయ్యెత్తుతాడు! ఈ అకస్మాత్తు పరిణామానికి షాపతనిక్కూడా కోపం వస్తుంది! గెడ్డం గీసిన రేజర్ని కత్తిలాగా పట్టుకుని- చెయ్యెందుకు ఎత్తేవని అడుగుతాడు. దోమల్ని తోలుతున్నానని సర్దుబాటు సమాధానం చెబుతాడు! అక్కడ్తో ఆ రభసకి తెరపడిపోతుంది! అయినా - షాపతను తనకి కత్తి చూపించి తన గాలి తీసేడనే అవమానం అతని గుండెల్ని దహించి వేస్తుంది!

ఆ మంట మీద ఇంటికొస్తాడు. కాఫీ ఇవ్వమంటారా అని ఇల్లాలు అడుగుతుంది! కొంచెం విషం ఇవ్వమని ఉరుముతాడు. తలంటమంటారా, షాంపూతో సరిపెట్టుకుంటారా అని రెండో ప్రశ్న అడుగుతుంది! తెరకట్టి పసుపు ముద్ద పెట్టమని విసుక్కుంటాడు! **అసలేం జరిగింది అమ్మడూ - అబ్బాయి అరుస్తున్నాడని అత్తమామలు అడుగుతారు. ఏం జరిగిందో తనకి మాత్రమేం తెలుసు? అంచేత రాత్రికి తెలుసుకుని రేపుదయం చెబుతానని మాటిస్తుంది ఇల్లాలు. ఆ మాటకి తాత్పర్యం తెలీక అత్తమామలు మొహామొహాలు చూసుకుంటారు. రాత్రి భోజనాల్లో మంటమీదున్న భర్తకి నెయ్యీ పెరుగూ ధారాళంగా వడ్డిస్తుంది. తాంబూలం కూడా తగిలిస్తే ఆ మానవుడు కుంభకర్ణుడవుతాడు! ఆ స్థితిలో తనవెవరు కోప్పడిందీ ఎందుకు కోప్పడిందీ వగైరా వివరాలు సీను నెంబర్లతో సహా సమస్తం కలవరిస్తాడు! ఆ కలవరింతల ఘడియ కోసం - అవసరమైతే ఆ ఇల్లాలు తెల్లవార్లూ జాగరణ చేస్తుంది! అతని కోపానికి అసలు కారణం అతని కలవరింతల ద్వారా తెలుసుకుని - ఇంత అమాయక చక్రవర్తి ప్రపంచ జనాభా మధ్య ఎట్లా బతగ్గలడని జాలి పడుతుంది! అంచేత - కలవరింతల పుణ్యమాని మగమారాజుల లీలా విలాసాలు బయటపడుతున్నందుకు - మహిళా లోకం కొంతలో కొంతైనా ఊరట చెందవలసిందిగా మనవి చేసుకుంటున్నాను!** ◆

టూరిస్ట్‌గైడ్



✲ రాకెట్ల వీరన్న

సుందర సోలాపూర్ సిద్ధేశ్వరాలయం

చుట్టూ నీళ్లతో, పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన ఆ ప్రదేశం ద్వీపాన్ని తలపిస్తుంది. నలుదిక్కులా నీళ్లుండి మధ్యలో దేవాలయం ఉన్న ప్రదేశాలు అరుదు. అలాంటి అందమైన ఆలయం మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా కేంద్రంలో ఉంది. అదే సిద్ధేశ్వరాలయం. 12శతాబ్దంలో నిర్మించిన ఈ దేవాలయం సందర్శకులను ఇట్టే ఆకర్షిస్తోంది. దేవాలయం చుట్టూ ఉన్న కోనేరులోని చేపలు, తాబేళ్ళు పర్యాటకులను ఎంతో ఆకర్షిస్తున్నాయి. ఇది (కోనేరు) కృత్రిమంగా నిర్మించినదే అయినా చూపరులు అది ప్రకృతి సిద్ధంగా ఏర్పడిందనుకుంటారు. దీని మధ్యలో ఎంతో సుందరంగా ఉన్న సిద్ధేశ్వరాలయాన్ని చూసిన వారు మైమరచి పోతారంటే ఆశ్చర్యం కాదు. ఈ క్షేత్రం నగర ప్రజలకు దేవాలయమే కాక ఆహ్లాదకరమైన ప్రదేశం కూడా. జిల్లా ప్రజలకు, రాష్ట్ర, రాష్ట్రేతరులకు ఒక పర్యాటక కేంద్రం. కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌ల నుండి యాత్రీకులు వస్తుంటారు. ప్రముఖ యాత్రాస్థలమైన 'పండరీపురం' ఇక్కడకు సమీపంలో ఉన్నందున ఆ క్షేత్రాన్ని సందర్శించిన వారు ఈ సిద్ధేశ్వరాలయాన్ని తప్పక దర్శిస్తారు.

సోలాపూర్‌ను పూర్వం 'సోనాలిగే' అని పిలిచేవారు. రానురాను అది సోలాపూర్‌గా మారింది. సోనాలిగేను నన్నప్ప అనే రాజు పాలించేవాడు. ఆయన భార్య చాముండీదేవి కోరిక మేరకు ఐదు కోసుల స్థలం ఈ దేవాలయానికి ఇచ్చారు. ఇక్కడ 68 శివలింగాలు ప్రతిష్ఠించారు. భక్తులు దీన్ని ఒక పుణ్యక్షేత్రంగా భావిస్తారు. గుడికి ఎడమ భాగంలో విఠలేశ్వరాలయం ఉంది. నెల రోజుల పాటు ఇక్కడ జరిగే జాతర సమయంలో విరివిగా భక్తులు వస్తారు.

ఆలయ చరిత్ర

12వ శతాబ్దంలో మురడిముద్దగౌడు, సుగాల్‌దేవి అనే దంపతులు సోలాపూర్‌లో నివసించేవారు. 60 ఏళ్ళయినా సుగాల్ దేవికి సంతానం కలగలేదు. దీంతో ఆ దంపతులు తీవ్ర క్షోభకు గురయ్యారు. ఒక రోజు రేవణ సిద్ధేశ్వర్ అనే సాధువు వీరింటికి వచ్చాడు. ఆమెను చూసి 'మీకు సంవత్సరం లోపు మగ బిడ్డ పుడతాడని చెప్పాడట. ఈ విషయాన్ని ఆ దంపతులు నమ్మలేక పోయారు. 60 ఏళ్ళ వయస్సులో దాదాపు ఎవ్వరికీ పిల్లలు కలగరు. సాధువు చెప్పినట్లు సంవత్సరం లోపు (క్రీ.శ.1165) ఆమెకు మగబిడ్డ జన్మించాడట. ఆ బిడ్డకు 'సిద్ధేశ్వర్' అని పేరు పెట్టారు. ఇతడు తోటి పిల్లలతో కలిసి ఉండేవాడు కాదు. ఎప్పుడూ పరధ్యానంగా ఉండేవాడు. తన భావాలను ఇతరులతో పంచుకోడు. కనీసం కలిసి ఆడుకోడు. ఇది చూసి ఇరుగు పొరుగు వారు ఇతడు మూర్ఖుడని, అజ్ఞానని, ఏ పనీ చేయలేడని అనేవారు. కొంత కాలానికి సిద్ధేశ్వర్‌లో మార్పు వచ్చింది. పొలంలో ఉన్న తండ్రికి రోజూ సద్ది (భోజనం) తీసుకుని వెళ్ళేవాడు. అక్కడ కూడా ఏకాంతంగా ఉంటూ పరధ్యానంగా ఉండేవాడు. ఒకరోజు సుదీర్ఘమైన ధ్యానంలో ఉండగా జంగమ వేషంలో ఉన్న సాధువు వచ్చి నా పేరు మల్లయ్య. శ్రీశైలం నుండి వచ్చానని చెప్పాడు. తనకు రాగి గంజి కావాలని అడిగాడు. సిద్ధేశ్వర్ తెచ్చిచ్చాడు. తర్వాత పెరుగన్నం అడిగాడు. దాన్ని తేవడానికి అతడు లోపలి కెళ్ళాడు. వచ్చేలోపు ఆ ముని అదృశ్య మయ్యాడు. సంతృప్తి చెందని సిద్ధేశ్వర్ అతన్ని వెతుక్కుంటూ శ్రీశైలం వెళ్ళాడు. ఎంత వెదికినా మల్లయ్య కనిపించక పోవడంతో విరక్తి చెందాడు. ఎత్తయిన ప్రదేశం నుండి దూకి ఆత్మహత్య చేసుకోబోయాడు. అంతలో విలువైన జీవితాన్ని వృథా చేసుకోకు అని ఓ అదృశ్య శక్తి చెప్పిందట. నీవు సాధించాల్సింది ఎంతో ఉంది. నీవు కోరుకున్న మల్లయ్య సోలాపూర్‌కు ఉత్తర దిక్కున ఉన్న రావి చెట్టు క్రింద లింగ రూపంలో ఉన్నాడు. వెళ్ళు అని చెప్పింది. సిద్ధేశ్వర్ తిరిగి సోలాపూర్ వచ్చాడు. అదృశ్య శక్తి చెప్పిన స్థలానికి వెళ్ళి లింగాన్ని తెచ్చుకున్నాడు. సోలాపూర్‌ను పాలించే రాజు నన్నప్ప ఇచ్చిన ఐదు కోసుల స్థలంలో దేవాలయాన్ని నిర్మించి ఆ శివలింగంతో పాటు 68 శివలింగాలను అక్కడ ప్రతిష్ఠించాడని పురాణ కథలు చెబుతున్నాయి. ఆ విధంగా నిర్మించిన ఆలయమే ఈ సిద్ధేశ్వరాలయం. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు ఈయన చేశాడు. అన్నదాన సత్రాలు, విద్యాలయాలు కట్టించాడు. తర్వాత ఆయన జీవ సమాధి అయ్యాడని చెబుతారు. ఈయన చేసిన కృషి వల్ల సోలాపూర్ ఒక దర్శనీయ క్షేత్రంగా మారింది.



ఆలయానికి వెళ్ళే మార్గం

సోలాపూర్ రైల్వేజంక్షన్. ఇక్కడికి పలు రైల్వే మార్గాలున్నాయి. బొంబాయి, ఢిల్లీ, అహ్మదాబాద్, షిర్డీలకు వెళ్లే ప్రతి రైలు సోలాపూర్ మీదుగా వెళ్తుంది. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోనున్న అన్ని జిల్లా కేంద్రాల నుంచి బస్సు సౌకర్యం కూడా ఉంది. ◆

ఏడు నుండి అగ్రస్థానానికి...

టైటిల్ సాధించిన ఆనందంలో

✻ వై.ఎ.ఆర్.కె.ప్రసాద్

విశాఖ తీరాన ఆసియా వాలీబాల్ తరంగం ఎగసింది. ఎనిమిది రోజులపాటు యూత్ వాలీబాల్ కెరటం నగరాన్ని ముంచెత్తింది. విదేశీ క్రీడాకారుల తాకిడితో వాలీబాల్ ఫీవర్ నగరాన్ని ఆవరించింది. భారత వాలీబాల్ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగ్గ టోర్నమెంట్ విశాఖలో జరిగింది. ఇటువంటి అంతర్జాతీయ స్థాయి ఆసియా వాలీబాల్ టోర్నమెంట్ దేశంలోనే మొదటిది కావడం ఒక విశేషమైతే, ఆసియా వాలీబాల్ చరిత్రలో భారత్ తొలిసారి ఛాంపియన్‌షిప్ సాధించడం అద్భుతం. ఇరాన్‌లో జరిగిన గత ఛాంపియన్‌షిప్‌లో ఏడో స్థానంలో నిలిచిన భారత్ ఈసారి సొంతగడ్డపై అనూహ్యంగా రాణించి, క్రీడాపండితుల అంచనాలను తలకిందులు చేస్తూ ఏకంగా ఛాంపియన్‌షిప్ సాధించడం ప్రత్యర్థి జట్లకు మింగుడుపడని పరిణామం. ఛాంపియన్‌షిప్ సాధించడానికే వచ్చామని మితిమీరిన ఆత్మవిశ్వాసం ప్రదర్శించిన డిఫెండింగ్ ఛాంపియన్ ఇరాన్‌కు భంగపాటు ఎదురైంది. క్రికెట్ వరల్డ్‌కప్ కోల్పోయామని నిస్తేజంగా ఉన్న క్రీడాభిమానులకు భారత్ సాధించిన ఆసియా యూత్ వాలీబాల్ ట్రోఫీ ఊరటనిచ్చింది. ఈ ఛాంపియన్‌షిప్ సాధించడం ద్వారా వరల్డ్ యూత్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు భారత్ అర్హత సాధించింది. ఇదే స్థాయి ఆటతీరు కొనసాగిస్తే వరల్డ్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ కూడా మనకు ఎంతో దూరంలో ఉండదు.

ఈ నెల 6 నుంచి 13 వరకు పోర్ట్ రాజీవ్‌గాంధీ ఇండోర్‌స్టేడియం వేదికగా ఏషియన్ యూత్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా జరిగాయి. ప్రాక్టీస్ స్టేడియాలుగా ఆంధ్రాయూనివర్శిటీ ఇండోర్ స్టేడియం, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాలను కేటాయించారు. ఆసియా ఖండంలోని మొత్తం పది దేశాలు ఈ పోటీల్లో పాల్గొనాల్సి ఉండగా, జపాన్ కొన్ని భద్రతా సమస్యల కారణంగా పోటీల నుంచి వైదొలిగింది. దీంతో తొమ్మిది దేశాలతోనే ఛాంపియన్‌షిప్ నిర్వహించారు. మొత్తం జట్లను పూల్-ఎ, పూల్-బిగా విభజించారు. పూల్-ఎలో హోస్ట్ భారత్, చైనీస్‌తైపీ, ఖతార్, థాయ్‌లాండ్, పూల్-బిలో ఇరాన్, దక్షిణ కొరియా, చైనా, డిపిఆర్ కొరియా, ఆస్ట్రేలియా జట్లు ఉన్నాయి. ప్రిలిమినరీ దశలో లీగ్, క్వార్టర్ ఫైనల్స్ నుంచి నాకౌట్ పద్ధతిలో పోటీలను నిర్వహించారు.

ఈ పోటీల్లో భారత్ జట్టు అద్భుతంగా రాణించింది. ప్రిలిమినరీ దశ నుంచి అజేయంగా నిలిచింది. ప్రతి మ్యాచ్‌లోనూ ఎదురులేని జట్టుగా నిరూపించుకుంది. భారత జట్టులో శ్రీకాంత్, సంజయ్‌కుమార్, కామరాజ్ చక్కని ప్రతిభ కనబరిచారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న కెప్టెన్ రతీష్ ఈ టోర్నమెంట్‌లో విఫలమయ్యాడు. టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ఇరాన్ ప్రారంభం నుంచీ ఛాంపియన్‌షిప్ సాధించే దూకుడును ప్రదర్శించినా, ఫైనల్లో భారత్ పోరాట పటిమ ముందు చతికిలబడింది. ఇరాన్ కెప్టెన్ మహమ్మద్ సులైమాని అన్ని మ్యాచ్‌లలో విజయానికి వెన్నెముకగా నిలిచి మిగిలిన క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచాడు.

ప్రిలిమినరీ దశ ముగిసే సమయానికి పూల్-ఎలో ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ నెగ్గి 6 పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో నిలవగా, 5 పాయింట్లతో థాయ్‌లాండ్, 4 పాయింట్లతో ఖతార్, 3 పాయింట్లతో చైనీస్‌తైపీ తరువాత స్థానాల్లో నిలిచాయి. పూల్-బిలో ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ నెగ్గి ఇరాన్ 8 పాయింట్లతో ప్రథమస్థానం సాధించగా, 7 పాయింట్లతో డిపిఆర్ కొరియా, 6 పాయింట్లతో చైనా, 5 పాయింట్లతో ఆస్ట్రేలియా, 4 పాయింట్లతో కొరియా తరువాత స్థానాల్లో నిలిచాయి. మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. 11వ తేదీ నుంచి క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. క్వార్టర్ ఫైనల్‌లో భారత్, ఆస్ట్రేలియాపై 3-1 సెట్ల తేడాతో విజయం సాధించింది. ఇరాన్ 3-0 తేడాతో చైనీస్‌తైపీపై, చైనా 3-0 తేడాతో థాయ్‌లాండ్‌పై , డిపిఆర్ కొరియా 3-0 తేడాతో ఖతార్‌పై విజయం సాధించి సెమీస్‌లోకి ప్రవేశించాయి. సెమీస్‌లో భారత్ 3-0 తేడాతో డిపిఆర్ కొరియాపై, గెలుపొందగా, చైనాపై ఇరాన్ 3-1 తేడాతో ఘనవిజయం సాధించాయి. చివరకు 13వ తేదీన జరిగిన ఫైనల్స్‌లో ఇండియా 3-1 తేడాతో ఇరాన్‌పై గెలుపొంది జైత్రయాత్రను సంపూర్ణంగా ముగించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఇరాన్‌పై భారత్ పూర్తి ఆధిపత్యం కనబరచింది. తమకు ఎదురులేదనుకున్న ఇరాన్‌ను భారత్ కంగుతినిపించి ట్రోఫీని కైవసం చేసుకుంది. భారత్ ప్రథమస్థానం సాధించగా, ఇరాన్ రెండో స్థానం, డిపిఆర్ కొరియా మూడో స్థానం సాధించాయి. ◆

అనుకున్నది సాధించాం : శ్రీధరన్

భారత్ కోచ్ శ్రీధరన్

'అనుకున్నది సాధించాం. రెండున్నర నెలల మా కఠోర శిక్షణకు ఫలితం దక్కింది. జట్టులోని సభ్యులందరూ చక్కగా రాణించారు. ముఖ్యంగా శ్రీకాంత్, సంజయ్‌కుమార్, కామరాజ్‌లు అటాకింగ్‌లో, సర్వీసింగ్‌లో, బ్లాకింగ్‌లో అద్భుతంగా రాణించి ప్రత్యర్థి జట్ల పాలిట సింహస్వప్నాలుగా నిలిచారు. కెప్టెన్ రతీష్ మాత్రం ఆశించిన స్థాయిలో ఆడలేకపోయాడ'ని భారత్ జట్టు కోచ్ జి.ఇ.శ్రీధరన్ అన్నారు. ప్రతి జట్టుపై ఒక వ్యూహం రచించుకుని, దాడులకు దిగేవారమని చెప్పారు. 'ఫైనల్ మ్యాచ్‌లో ఇరాన్ జట్టు కెప్టెన్ మహమ్మద్ సులైమానిని నిరోధించగలిగితేనేగాని పటిష్టమైన ఇరాన్ జట్టుపై విజయం సాధించడం కష్టమని ఊహించాం. అదే వ్యూహంతో బరిలోకి దిగాము. తొలి సెట్ నుంచే ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాం. కెప్టెన్ సులైమాని రెండో సెట్లో, నాలుగో సెట్లో ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యాడు. ఈ సమయంలో శ్రీకాంత్, సంజయ్‌లు విజృంభించి బలమైన సర్వీసులు, దాడులు చేస్తూ బ్లాకింగ్‌పై ప్రధానంగా దృష్టి నిలిపార'ని చెప్పారు. బ్లాకింగ్ ప్రధాన ఆయుధంగా ప్రయోగించామన్నారు. బెంగుళూరులో నిర్వహించిన శిక్షణా శిబిరం జట్టు సభ్యులకు ఎంతో ఉపయోగపడిందన్నారు. తరువాత వరల్డ్ ఛాంపియన్‌షిప్ పైనే దృష్టిపెడతామన్నారు.

ఎండమావి

* బి.వి.ఎన్.స్వామి

ఆకాశంలో రెండు మేఘాలు ఆడుతూ, పాడుతూ ఆకారాలు మారుస్తూ పయనించసాగాయి. ఒకదాని వెంట మరొకటిగా, ఒకదాని చాటున మరొకటిగా సయ్యాటలతో, ఊసుల్తో ముచ్చటగా తేలియాడసాగాయి. ఆ విధంగా దొర్లుతూ, పొర్లుతూ... రెండు ఒకటిగా, రెండు రెండుగా క్రీడించసాగాయి. ఆ క్రమంలో అవి జనారణ్యాలను దాటుతూ, అందమైన అరణ్య ప్రాంతం చేరాయి. సేద తీరడానికన్నట్లుగా వాటి ప్రయాణ వేగం మందగించింది. అడవి తల్లి చల్లటి చూపులు మేఘాలను కట్టిపడేశాయి. పురివిప్పిన నెమళ్ళతో పాటు నృత్యం చేశాయి. చల్లటి అడవి గాలులతో తడిసి ఒక దానితో ఒకటి ఏకమైనాయి. ఏకమైన రెండూ ఒకటిగా వర్షించాయి. వర్షపు చినుకులతో పుడమి తల్లి సేదతీరింది. తేలికైన మేఘం, తేలిపోతూ... గాలిలో కొట్టుకుపోతూ వీడ్కోలు చెప్పడానికన్నట్లు అడవి వైపు చూసింది. అదిగో అప్పుడు కనిపించింది. అడవి తల్లి గుండె గాయం. మలిన పద్ద చరిత్రకు సాక్ష్యం. రక్తకాసారం.

తెలుసుకోవాలనే తపన మేఘాన్ని మెల్లగా కిందకు దించింది. ఆ సరస్సుపై మేఘుంకదలాడసాగింది. నిశితంగా పరిశీలించసాగింది. సరస్సంతా ఎర్రగా... రక్తంలా... ఏమిటీ విపరీతం! పై నుండి ప్రశాంతంగా కనిపించిన అడవేనా ఇది. అడవి తల్లి గుండెలో ఎన్ని విచిత్రాలో! ఎంత అలజడో! అన్నిటినీ గర్భీకరించుకొని ప్రశాంతంగా ఉండడం ఎలా సాధ్యం. తనలో తాను తర్కించుకొంటూ ఉండగా పక్కనే ఉన్న పొదల ఆవలి నుండి సన్నటి మూలుగు వినిపించింది. ఎవరా! అని తొంగిచూసింది మేఘం. ఒక వృద్ధ శరీరం. విచిత్ర వేషం. కోయ, గోండు జాతి వాడిలాగ ఉన్నాడు. మూసిన కళ్ళు తెరవడం లేదు. ఏదో కలవరింత. యుగయుగాలుగా అదే పలవరిస్తున్నట్టు... మరింత దగ్గరగా, ఆ మాటలు వినాలనే ఆసక్తితో ముందుకు కదిలింది మేఘం. ఇప్పుడు స్పష్టంగా కలవరింత వినిపించసాగింది. చెవులు రిక్కించింది.

“బిడ్డా! గూడెం రాజుగా ఉండాల్సినోనివి. నీకేగతి పట్టె. అడవిల పుట్టి, అడవిల పెరిగినోల్లం. కండబలం, గుండెబలం మీద బతికెటోల్లం. మనకు బుద్ధి బలం ఎందుకు బిడ్డా! అంటె ఇనకపోతివి. తాత, ముత్తాతలు నేర్పిన యుద్ధ విద్యలు నేర్పితి. వాటితో సరిపుచ్చుకోక ఇంకా నేర్చుకుంట అంటివి. ఎవరు నేర్పుతరో వెదికితివి. గురువు దొరికిండని సంబ్రపడితివి. అంతల్నే, నాయినా! మన కులపోల్లకు సదువు

ర్చురట.. మనం సదువు కోవద్దట అని రంది పడితివి. మరి సదువెందుకు? నిన్ను రాజును జేత్త, పెండ్లి జేత్త, నువ్వు సుఖపడు, గూడెపోల్లను సుఖపెట్టు అని చెవుల ఇల్లు గట్టుకొని చెబితె ఇనకపోతివి. ఆ సదువుల మోజుల పడితివి. నీకు అన్నీ మీ అవ్వ గుణాలే వచ్చినయి. కండ్లబడ్డ దాన్ని చూసి ఇడ్సిపెట్టక, దానెనుక ఏమున్నదోచూడాలె అనెటోనివి. అవన్ని చూసేది గురువులు బిడ్డా అంటె, నేనెందుకు గురువును కావద్దు? అంటివి. అనిఊకుంటివా, రాకుమారుని ఏషం కడితివి. బిడ్డా! ఆ ఏషంల నువ్వు ఎంత మంచిగున్నావో తెలుసా, ఎసొంటిరాజులు నీ ముందు బలాదూర్ అన్నట్టు ఉంటివి. అందుకే ఆ ముసలి గురువు నిన్ను నమ్మిండు. చేరదీసిండు. గురుకులంల చోటిచ్చిండు. నువ్వుమాత్రం తక్కువ తిన్నావా. సదువులన్నీ నేర్చినవు. గురువును మించిన శిష్యునివనిపించుకున్నావు. ఆ సదువుల కోసం ఎన్ని బాధలు పడ్డవు. అడవంతా నీదిగా తిరిగెటోనివి. ఆ నాలుగు తడకల మధ్య బతికితివి. నోరులేని జీవాల మధ్య నోరుగల్ల వానిగా ఉండాల్సిన నువ్వు, నోరు నొక్కుకొని చెప్పినట్టు ఇంటివి. క్రూర మృగాలను సైతం శాసించిన నువ్వు బాపనయ్య నోటికి భయపడితివి. అన్ని రకాలుగా నిన్ను నీవు సంపుకొని సదువులన్ని సదివితివి. సదువులతో మిగిలిన నిన్ను నీ కులమేందో తెలిసిన నాడు సదువు గురువు సంపివేసె. నీ తలను నరికి ఈ చెరువులకే ఏసిండు.ఆ రోజు వాడన్న మాట నా కిప్పటికీ యాదికున్నది.

"ఒరేయ్! చదువనేది మీ పాలిటి మృగతృష్ణ" అంటూ ఆవేశంతో వాడు ఊగిపోవటం నా కండ్లల్ల కనపడుతుంది. "మృగతృష్ణట, మృగతృష్ణ" అంటూ వెక్కివెక్కి ఏడవసాగాడా వృద్ధుడు. ఆ గాథను విన్న మేఘం కరిగి కన్నీరవసాగింది.

* * *

తలలు పగిలేంత ఎండ. ఎండాకాలం, వానాకాలాన్ని ఆక్రమించింది. వానాకాలం గుర్తుగా ఆకాశంలో అక్కడో మేఘం. ఇక్కడో మేఘం. వదలిన మేఘం వెండి ముద్దలా ఉంది. అప్పుడప్పుడు వచ్చే గాలులకు ముందుకు కొట్టుకుపోతోంది. ఆ విధంగా ఒంటరిగా ఆకాశంలో సాగుతోంది. ఎండకు తాళలేకపోతోంది. కాసింత విశ్రాంతి కోసం... మరింత సేద కోసం చెట్టు, చేమ కోసం... వెరసి అడవి కోసం, ఆత్రంగా వెదుకుతోంది. దూరంగా ఏవో ఆనవాళ్ళు.. అడవి దగ్గరైతుందనుకుంది

మేఘం.. ఆనందంగా ముందుకురికింది. ఆనందం ఆవిరైంది. అడవి లేదు. అడవి అడుగున నగరం మొలిచింది. ఎత్తుగా, ఏపుగా వున్న మహావృక్షాలకు బదులు బోన్సాయ్ మొక్కలు దర్శనమిస్తున్నాయి. ఆకాశంలోకి పొడుచుకొచ్చిన అపార్టుమెంట్స్, టవర్స్ మేఘం దారికి అడ్డుగా నిలిచాయి. ఓపికగా నగరంలోకి దూరక తప్పలేదు. భూమి, జల, వాయు శబ్ద కాలుష్యాలతో, నిప్పు నివ్వెర పోవడం గమనించింది మేఘం. రకరకాల కట్టడాలు, వింతవింత వాహనాలు, సదుపాయాల సంభ్రమాలు, కళ్ళు చెదిరే పురోగతి, వీటన్నిటి మధ్య మనుషుల జాడ కనబడటం లేదు. మనిషి కోసం వెదుకుతోంది. నగరానికి ఆవల... ఒక మూలగా... అగ్గిపెట్టెల్లాంటి గుడిసెలు. గుడిసెల్నిండా చీకటి. గుడిసెలన్నింటిని ఆవరించుకొని కాలుష్యం. వాటి మధ్య మనుష్యులు. అబ్బా! ఎంత వ్యత్యాసం అనుకుంటూ, ఆసక్తిగా అటువైపు సాగింది మేఘం. ఇంతలో మేఘంలో నుండి దూసుకెళ్ళిందో వాహనం. వాహనం వేగానికి తునాతునకలయ్యింది మేఘం. తాకిడి బాధకు ఏడ్చింది. ఆ ఏడుపు నీటిబొట్లుగా జారాయి. ఆ నీరు నల్లగా, ముద్దలు, ముద్దలుగా పడింది. గుడిసెవాసులు ఆశ్చర్యంగా మేఘం కేసి చూశారు. జరిగిన సంఘటన నుండి తెప్పరిల్లి కళ్ళు తెరిచి చూసింది. చాలా దగ్గరగా గుడిసెవాసులు. ఆశ్చర్యపోయింది మేఘం. మనుషులందరూ హడావిడిగా తయారవుతున్నారు. ఇంట్లో పనుల తొందర. బయట పనుల కెళ్ళాలన్న హడావిడి. ప్రతి ఒక్కరూ బిజీబిజీ, వీరందరికీ భిన్నంగా, నెమ్మదిగా ఒకతను. ధోతీ, లాల్చీ భుజంపై కండువాతో అతను. నుదుట విభూతి. ఒక చేతిలో పాత తాటి ఆకుల గ్రంథం, మరొక చేతిలో ఈత చాప. ఒక భుజాన జోలె సంచి, అందులో పెట్టె, పెట్టెలో గవ్వలు, కార్డు ముక్కలు. మరొక భుజాన చిలక పంజరం. కిర్రు చెప్పులతో బయల్దేరాడు. మునిపంట కాలుతున్న బీడీ పొగ మేఘాన్ని తాకింది. ఉత్సాహంగా చాలాదూరం నడిచి, సిటీబస్టాండ్‌కు దగ్గర్లో గల ప్రభుత్వ భవన సముదాయాల ప్రహరీగోడ నీడలో చాప పరచుకొని కూర్చున్నాడు. రోడ్డుపై రకరకాలుగా పయనించే వారు, సామాజికంగా రకరకాల హోదాలలో గలవారు, రకరకాల సమస్యలతో సతమతమయ్యే వారు వస్తూ పోతున్నారు. రోజులో ఒకరో ఇద్దరో ఈత చాపపై వచ్చి కూర్చున్నారు. భవిష్యత్తు కోసం వారు, వర్తమానం కోసం ఇతను. వచ్చిన వారిని సేదతీర్చడం ఇతని వంతు. ఇచ్చి వెళ్ళడం వచ్చిన వారి వంతు. జోస్యం చెప్పించుకొన్న వారికేమో గాని, చెప్పిన ఇతనికి మాత్రం అర్ధాకలి - పస్తు. ఇతని దినచర్యను పరికిస్తుంది మేఘం. తన పయనం లాగే ఉంది ఇతని జీవన యానం. విసుగెత్తింది. పదిహేడేళ్ళ పిల్లవాడు అతని దగ్గరకు రావడం గమనించింది మేఘం.

"అయ్యా! కాలేజీ ఫీజు కట్టాలె. పైసలియ్యి"

"కాలేజి సర్కార్‌దే కదా ఫీజు కట్టుడెందుకు?"

"అయినా ఫీజు కట్టాలె"

"మనం ఎస్సిబడ్డోల్లం కదా ఫీజు మాఫ్ చెయ్యరా ?"

"నాకు కులం సర్టిఫికెట్ లేదు"

"మీ మామను తీసుకరమ్మని మొన్న చెబితి కదా?"

"కులం లిస్టుల మన కులం లేదన్నరట ఆఫీసోల్లు"

"మనుషులం ఉన్నం కద ? మన తాత ముత్తాతలు ఉన్నారు కదా ? మనం "బావాజీ"లం. ఇంకేం గావాలె? లిస్టుల లేకుంటే ఇప్పుడెక్కించుకుంటే అయి పోతది కదా. గిట్ల తిప్పలు పెట్టుడేంది ?"

"నాసంగతేంది"

""సదువు లేదు గిరువు లేదు సక్కగా ఇంటికిపో"

తలలోని కందిరీగలు లేచాయి. ఇంటి బాధలు అధికమయ్యాయి. ఒంటి బాధలు గుర్తుకొచ్చాయి. తన జాతకం తిరగేసుకున్నాడు. "చూ, చే, చో, లా - అశ్వని" "లీ, లు, లే, లో - భరణి" అంటూ కళ్ళు మూసుకొని వేళ్ళు లెక్కపెట్టాడు. ఛ్... లాభం లేదు. చిలకవంక చూశాడు.. నిట్టూర్చాడు. సరంజామా సర్దుకున్నాడు.

"ఇవేనా, వారసత్వంగా నా కొడుక్కి నేనిచ్చే సంపద?" తన్ను తాను ప్రశ్నించుకున్నాడు. "ఆర్థికలేమి - తక్కువకులం" జీవితానికి చితిని పేర్చాయని మూగగా రోధించాడు. "ఈ సదువులు ఉన్న కులపోల్లకు సదుపాయాలు, నాలాంటోల్లకు మరీచికలు అనుకుంటూ భారంగా అడుగులేయసాగాడు. అతన్నే అనుసరించింది మేఘం. ◆

ఒక విశ్వవిజేత కథ

చరిత్ర ఎప్పుడూ విజేతల పక్షాన లిఖించబడుతుంది. పాలితుల చరిత్ర - సంస్కృతులను నాశనం చేసి విజేతల సంస్కృతిని వాళ్ళ మీద రుద్దే ప్రయత్నాలు జరగడం చరిత్రలో ఎక్కడ చూసినా కనబడుతుంది. ముఖ్యంగా వలస పాలకులు తూర్పు దేశాలను ముఖ్యంగా ఆసియా దేశాల ఉన్నత నాగరికత - వైభవాలను గుర్తించ నిరాకరించడంతో పాటు వాటిని వక్రీకరించే ప్రయత్నాలు ఎక్కువగా చేశారు. ఆదిమ మానవుని జన్మస్థానమై - ఆఫ్రికా చీకటి ఖండంగా, ఉన్నత నాగరికతలు వెలసిన ఆసియా దేశాలు అనాగరిక దేశాలుగా వర్ణింపబడ్డాయి. పాశ్చాత్య చరిత్రకారులు తమ గొప్పతనాన్ని చాటుకునే ప్రయత్నంలో, పాలిత దేశాల చరిత్రను అణచివేసే విధంగా వారి వక్రీకరణలు కొనసాగాయి. యూరోపియన్ చరిత్రకారుల దృష్టిలో అలెగ్జాండర్ విశ్వవిజేత. ఛంఘిజ్‌ఖాన్ పరమక్రూరుడైన హంతక నియంత. ఇద్దరు విశ్వవిజేతల విషయంలో వారు చూపిన పక్షపాతాన్ని ప్రశ్నించక తప్పదు. చరిత్ర అట్టడుగున దాచేసిన సత్యాలను వెలికితీయాల్సిన అవసరాన్ని ఒక మహాకవి సూచించింది అందుకే.

ఛంఘిజ్‌ఖాన్ (నవల)
రచన : తెన్నేటిసూరి, వెల :రు. 125/-
ప్రచురణ మరియు ప్రతులకు :
విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్,
హైదరాబాద్,

జవహర్‌లాల్ నెహ్రూ 'ఛంఘిజ్‌ఖాన్ నా ఆదర్శ వీరుడు' అని తన జీవిత చరిత్రలో పేర్కొన్నారు. నెహ్రూ దృష్టిలో వున్న ఛంఘిజ్‌ఖాన్, పాశ్చాత్య నాయకుల దృష్టిలో వున్న రాక్షసుడు కాదు. గోబీ ప్రజలకు ప్రేమ పాత్రమైన మానవుడు. నాగరికులమని చెప్పుకుంటూ, కుళ్ళు రాజకీయాలలో మునిగి తేలుతూ వుండే చుట్టూ వున్న సామ్రాజ్యాధినేతలు, నిరంతరం అగ్నిని వర్షించుతున్నా లెక్క చేయక అచంచలుడై నిలిచి, విజయాన్ని చేపట్టి తన మంగోల్ ప్రజానీకానికే కాక, ఆసియా ఖండానికి యావత్తూ మహోజ్వలమైన భవిష్యత్తును నిర్మించిన మానవుడు నెహ్రూ దృష్టిలో ఛంఘిజ్‌ఖాన్. ఆ మానవుని హృదయాన్ని వ్యక్తం చేయడానికే రచయిత చేసిన పరిశోధన ఈ పుస్తకంగా రూపుదాల్చింది.

మంగోలు ప్రజల చరిత్రపై సరైన అవగాహనలేని జర్మనీ చరిత్రకారులను ఆక్షేపిస్తూ "గోబీ ప్రజలకు, ఛంఘిజ్ ఖాన్‌కూ వున్న బాంధవ్యం ఎలాంటిది ? ఛంఘిజ్‌ఖాన్ అంటే ఏమిటి? మానవుడిగా అతను ఎలాంటి స్వభావం కలవాడు ? 123 గుడిసెలు లేక డేరాలు గల ఒక బంజారీ తండా నాయకుడు ప్రపంచంలో ముప్పాతికవరకు జయించి, మూడు శతాబ్దాల పర్యంతం స్వర్ణయుగాన్ని అనుభవించిన ఒక మహా సామ్రాజ్యాన్ని ఎలా స్థాపించగలిగాడు? ఇదంతా సైనిక శక్తి వల్లనే సాధ్యమైనదంటే, అలాంటి మహత్తరమైన సైనిక శక్తి అతనికి ఎలా కలిగింది? అలాంటి మహాశక్తులను కరగతం చేసుకోగలగటానికి మానవుడిగా అతనిలో వున్న బలీయమైన గుణ సంపత్తి ఏమిటి ? ఇత్యాది విషయాలను జర్మన్ చరిత్రకారులు అన్వేషణ చేసి వుంటే, జర్మనీకి ఈనాడు ఇలాంటి దుర్గతి పట్టి వుండేది కాదు" అని రచయిత తెలిపిన విషయాలను కాదనలేము.

ఛంఘిజ్‌ఖాన్ జీవితాన్ని గురించి పాశ్చాత్య రచయితలు రాసిన గ్రంథాలు చాలా వున్నాయి. దాదాపుగా వాటన్నింటిది ఒకే ధోరణి. చంఘిజ్‌ఖాన్ జీవితాన్ని అమెరికన్ స్టంట్ చిత్రంగా దర్శించడానికి ప్రయత్నించారు. ఛంఘిజ్‌ఖాన్ రాక్షసుడని నిరూపించడానికి ఆయా రచయితలు పడ్డ తాపత్రయం అంతా ఇంతా కాదు. చంఘిజ్‌ఖాన్ రాక్షసుడని నిరూపించడానికి, అతని సోదరుడైన చామూగా మేధా సంపత్తిని తెగపొగిడి, జగదోద్ధారకుడు కావలసిన మహాపురుషుడు ఛంఘిజ్‌ఖాన్ మూలంగా సర్వనాశనమైపోయాడని విలపించారు. కాని ఈ అంశాలన్నింటిని పూర్వపక్షం చేస్తూ తెన్నేటి సూరి తనకు దొరికిన వివిధ గ్రంథాలను ఆధారం చేసుకొని ప్రామాణికంగా మంగోలు ప్రజల చరిత్రను, ఛంఘిజ్‌ఖాన్ విశ్వవిజేతగా ఆవిర్భవించిన క్రమాన్ని ఇలా చారిత్రక నవలగా రూపొందించడంలో విజయవంతం కాగలిగారు. అప్పట్లో ఆంధ్రపత్రికలో సీరియల్‌గా వచ్చిన ఈ నవల విశేష ప్రజాదరణ పొందడంతో పాటు రచయితకు శాశ్వత కీర్తిని తెచ్చిపెట్టింది. కవిగా, కథకుడిగా పొందిన పేరు ప్రఖ్యాతులకంటే, ఛంఘిజ్‌ఖాన్ రచయితగా తెన్నేటి సూరి పొందిన గుర్తింపే ఎక్కువ. ఇప్పటివరకు తెలుగులో వచ్చిన వంద ఉత్తమ నవలల్లో దీన్ని ఒకటిగా పేర్కొనవచ్చు.

❋ కె.పి.అశోక్ కుమార్

స్వీకారం



కిర్రు చెప్పులు
రచన : దార్ల రామచంద్ర, వెల :రు. 30/-
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్; ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు; నవోదయ బుక్‌హౌస్; దిశ పుస్తక కేంద్రం, హైదరాబాద్,



ది లాస్ట్ ఫేర్‌వెల్ & అదర్ పోయెమ్స్
రచన : కవికోకిల దువ్వూరి రామిరెడ్డి,
వెల :రు. 150/-; ప్రత్యేక తగ్గింపు ధర : రు.100/-
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు



ప్రశ్నోత్తరాంధ్ర వ్యాకరణ
రచన : కె.ఎస్.ఆర్.కె.వి.వి. ప్రసాద్ వెల :రు. 8/-;
ప్రతులకు : కె.ఎస్.ఎస్.వి.ఎస్.ఆర్.సోమనాథ్, s/o.కె.ఎస్.ఆర్. కె.వి.వి.ప్రసాద్. ఇ.నెం.4-23, చెక్‌పోస్ట్ దగ్గర, నల్లజెర్ల